"రత్తి వచ్చిన దగ్గర్నుండి తన జీవితం ఎంతలా మారి పోయింది!" అనుకున్నాడు శివుడు. తల్లి చనిపోయి ఒంటరి తనం అనుభవిస్తున్న వేళ వచ్చింది రత్తి.

ఒక్కసారి ఇద్దరం కలసి సినిమాకు వెళ్దామా?" అడిగింది రత్తి. ఆమె కళ్ళలో—శివుడి చేయి పట్టుకొని జంటగా నడిచి సినిమా హాలు ముందు నిలుచున్న దృశ్యం కదిలింది.




వెన్నెల్లా నవ్వి. వెన్నలా కరి 'గిస్తుంది తనని.

'మావా! పెళ్ళయి ఇన్నాళ్ళయినా

అది చిన్న పల్లెటూరు. నెల్లూరు జిల్లాకి చెందింది. సినిమాలు చూడా లంటే పట్నం వెళ్ళాలి. పాతిక

రూపాయల దాకా ఖర్చు. మునసబు, కిరణం, పెద్దొరగారి చిన బాబు- వీరే ఆ వూరిలో సినిమాలు చూసేది. మిగతా వారికి అవేమిటో తెలియవు. కాని రత్తికి కొంత



# తుఫానొస్తోంది జాగ్రత్త

పి.వి.డి.యస్. ప్రకాష్

తెలుసు. చిన్న తనంలోనూ, పెళ్లి కాకముందు కొన్నాళ్ళు పట్నంలో నాయనమ్మ దగ్గరుంది.

ఆమె దృష్టిలో సినిమా తారలు దేవతలు. వారిలా అలంకరించుకోవాలని తాపత్రయ పడుతుందెపుడూ.

అందుకే వంక శిగలో పూలు పెడుతుంది. చీర జీరాడేటట్టు కడుతుంది.

శివుడన్నాడు రత్తితో

'రత్తే! వెడదామె, డబ్బూ అదీ చూసుకొని. నీకంటే నాకెవ్వరున్నారే?''

కాని, అతనికి తెలుసు. అది తీరని కోరికని. ఎందుకంటే పెద్దొర దగ్గర పాలేరు తను. యాడాది కిన్ని ధాన్యపు గింజలంటూ ఇస్తాడు. అంతే!

ఎలక్షన్లు వచ్చేస్తున్నాయి అసెంబ్లీకి.

* * *

రాష్ట్రంలో నిద్ర పోతున్న రాజకీయ చైతన్యం కళ్ళు విప్పి లేచింది.

ఛోటా, బడా నాయకులందరూ చాలా బిజీగా వున్నారు.

ఆ పల్లెటూర్లో పెద్దొర కూడా బిజీగా వున్నాడు.

''శివుడూ! రేపు పట్నంలో మన పార్టీ ప్రచారసభ వుందిరా! ఇంకా పెద్ద పట్నంనుండి పెద్ద గొప్పోడు వస్తున్నాడు- మీకందరికీ మంచి మాటలు చెప్పడానికి. ఒక లారీ వేస్తున్నాం ఇక్కడనుంచి. నువ్వు మీ వీధిలో వారి అందరితో చెప్పి లారీ దగ్గరికి తీసుకు రావాలి. ఏమంటావ్?'' చుట్ట నోటితో తుంపి నేల మీదికి ఉమ్ముతూ అన్నాడు పెద్దొర.

''దొరా! పొలంకాడ పనులున్నాయి, రాడాని కవదేమో?'' అన్నాడు శివుడు. వాడికి తెలుసు ఈ లారీ ప్రయాణా లెటువంటివో! ఇదివరలో ఇలాగే లారీ వేయించినాడు దొర. అప్పుడుకూడా ఎవడో పెద్దోడు వచ్చాడు ప్రచారానికి. అక్కడికి తీసుకెళ్ళి విడిచిపెట్టినాక ఇక పట్టించుకోలేదు దొర. వెళ్ళే దాక మాత్రం ఇలాగే చెప్పేవాడు.

''చూడరా, శివుడూ! లారీలో బయలుదేరినందుకు ప్రతి మనిషికి పాతిక రూపాయలిస్తారు. తిండి పెడతారు. మీటింగయినాక తిరిగి వచ్చెయ్యొచ్చు. ఏం?''

ఇపుడూ అదే అన్నాడు పెద్దొర.

శివుడు మనసు వెనకా ముందూ వూగిస లాడింది. 'వెడదామా- వద్దా' అని తర్కించు కొంటున్నాడు.

పాతిక రూపాయలు!

ఎన్నాళ్ళు ఈ వెట్టి చాకిరీ చేస్తే వచ్చును ఆ రూపాయలు. రత్తి కోరిక సినిమా చూడాలని. అంత చిన్న కోరిక తీర్చలేని తనేం మగాడు.

రత్తిని కూడా రేపు అదే లారీలో పట్నం తీసుకెళ్ళాలి.

వద్దు—వద్దు.

రత్తి అడది. నలిగి పోతుంది జనంలో. పువ్వులా చూసుకోవాలి దాన్ని.

రేపెళ్ళి పాతిక రూపాయలు

సంపాదించి, ఆ తరువాత పెద్దొరకి చెప్పి పట్నం తీసుకెళ్ళాలి రత్తిని.

"ఏంట్రా ఆలోచిస్తున్నావ్?" అడిగాడు పెద్దొర.

శివుడన్నాడు నెమ్మదిగా—

"దొరా! కిందటేడు ఓ పాతిక డబ్బులిస్తామని సెప్పి ఈనేలేదు. జనమంతా నా మీద కెగబడ్డారు. ఈ సారి కిట్టాయితే ఎవరూ రారు."

"దొంగ లంజాకొడకా! పెద్దొర మీదే నమ్మకం లేదురా నీకు?" కసిరాడు గట్టిగా పెద్దొర.

అతనికి కోపం వస్తే ఈ పాలేరు తనం పోతుందేమోనని భయం. శివుడు నిలువెల్లా వణికి పోయాడు.

"సెప్పి సూస్తాను దొరా!"

అక్కడ్నుంచి కదిలాడు శివుడు.

* * *

ఆకాశం మేఘాలతో నిండి వుంది. అప్పుడప్పుడూ ఉరుములు గర్జిస్తున్నాయి. మెరుపులు కొరడా ఝుళిపిస్తున్నాయి.

అపుడు ఆకాశవాణి ప్రకటించింది తుఫాను హెచ్చరికను.

"కాకినాడలో పదవ నంబరు, విశాఖపట్టణంలో ఏడవ నంబరు ప్రమాద సూచికల నెగుర వేసారు. విశాఖ, శ్రీకాకుళం జిల్లాల వారికి భారీ వర్షాలుపడే సూచనలున్నాయి."

అధికార్లందరూ జీపులలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

తుఫాను షెల్టర్ల తలుపులు తెరుచుకొంటున్నాయి.

విశ్వం జీపెక్కి తన ప్రక్కన కూర్చున్న దెవరా- అని చూసాడు. సత్యమూర్తి.

పాముని చూసినట్లు చూసాడు విశ్వం. సత్యమూర్తి చెల్లెల్ని పెళ్ళాడాడు విశ్వం. కాని, గత ఎలక్షన్లలో పోటీ చేసి గెలుపొందాక ఇరువురికి పగలు రగుల్కొన్నాయి. తుఫాను షెల్టరొచ్చింది.

అందరూ కిందికి దిగారు. అప్పటికే విశ్వం, సత్యమూర్తి కుటుంబాలు అక్కడికి చేరుకొన్నాయి వేరొక జీపు మీద.

అక్కడున్న అందరి ప్రాణాలూ గుప్పెట్లో వున్నాయి. ఎవరిదో దగ్గు వినిపించింది.

సత్యమూర్తి వెనక్కి తిరిగి చూసాడు. తన చెల్లెలే. విశ్వం భార్యకి టి. బి. వుండుండి ఒకటే దగ్గు.

రక్తం పడుతోంది నోటి వెంట. ఈ సంగతి విన్నాడు ఇదివరకు సత్యమూర్తి.

కాని, పలకరించడానికి వెళ్ళలేదు.

ఇపుడు- ఈ వానలో ఒకే కప్పు కింద ఎదురయ్యారు. విశ్వం భార్య పిలిచింది సత్యమూర్తిని —

"అన్నయ్యా! ఇంకా కోపం తగ్గ లేదా?"

ఆ పిలుపుకి కరిగిపోయాడు సత్య మూర్తి.

"చెల్లీ!" పిలిచాడు ఆప్యాయతతో.

అమృతం వర్షించి నట్లనిపించింది.

విశ్వం భుజం మీద సత్యమూర్తి చేయి పడింది. ఎత్తయిన ప్రదేశంలో వున్న ఆ రక్షణ భవనంలో ఇపుడు సమానత్వముంది.

* * *

లారీ బయల్దేరింది.

శివుడికి ఆనందంగా వుంది.

శివుడికి రత్తి గుర్తుకొచ్చింది.

"రత్తీ! నిన్ను పట్నం తీసికెడతానే. అందుకే నేనిపుడు వెళ్ళేది. పాతిక రూపాయలిస్తరంట మడిసికి లారీలో వెళితే. చూడు- ఆ పాతిక రూపాయలు తీసుకొని మనిద్దరం పట్నం ఎళ్ళి మంచి సినేమా సూద్దాం. సరేనా?" అన్నాడు శివుడు.

"అలాగే" అంది రత్తి.

ఆ సంభాషణంతా గుర్తుకొచ్చింది శివుడికి.

లారీ ముందుకు దూసుకుపోతోంది.

పట్నంలో పెద్ద స్టేడియంలో మీటింగు ఏర్పాటయింది.

తిరిగొచ్చేటప్పుడు లారీ టాపుమీద కూర్చున్నాడు శివుడు. లారీ స్పీడుగా ముందుకు పోతోంది.

రత్తి గుర్తుకొచ్చింది శివుడికి.

సడన్ బ్రేక్ పడింది లారీకి.

శివుడు తుళ్ళి లారీ నుంచి రోడ్డు పక్క తుప్పల్లోకి పడ్డాడు.

క్షణంలో-

అక్కడ కేకలు- గోల- ఏడుపు.

* * *

ఎలక్షన్లొస్తున్నాయి.

తుఫానొచ్చింది.

ఎలక్షన్ ప్రచారంలో కిరాయి కొచ్చిన శివుడు చనిపోయాడు.

ఎలక్షన్లో విడిపోయిన విశ్వం-సత్యమూర్తిల కుటుంబాలు తుఫానులో కలిసాయి. కానీ, తుఫానులో మృతుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. అవి దిన పత్రికలు ప్రచురిస్తూ వచ్చాయి.

ప్రచురించని మరణవార్త- శివుడిదే.

ప్రభుత్వం తుఫానులో నష్టపోయిన వారికి కొంత గ్రాంటు శాంక్షన్ చేసింది.

కాని, రత్తికి ఏమిస్తే తీరుతుంది లోటు.

ఆమె కళ్ళల్లో నీరు. అది ఉప్పగా ఉంది.

కానీ ఒకనాడు ఉప్పెనవుతుంది.

అవును. ఏదో ఒకనాడు తుఫానవుతుంది.

ఆ తుఫానొస్తుంది జాగ్రత్త! *